క్లుప్తంగా

కేతిరెడ్డిని మరోసారి గెలిపించుకుందాం



ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించుకుని ధర్మవరం అభివృద్ధి కోసం నడవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ తెలిపారు. పట్టణంలోని 1వవార్డు గూడ్స్‌షెడ్‌కొట్టాలలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ధర్మవరంలో అభివృద్ధి చేసిన కేతిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ధర్మవరంలో కేతిరెడ్డి ఎమ్మెల్యే కావాలన్నారు. ప్రతిఒక్కరూ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు చెలిమి రామకృష్ణమ్మ, రమాదేవి, యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, కత్తె ఆదిలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ చెలిమి పెద్దన్న, నాయకులు రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



ఫ్యానుగుర్తుకు ఓటేయాలని వృద్ధురాలిని కోరుతున్న దుద్దుకుంట కిషన్‌రెడ్డి

అమడగూరు: త్వరలో జరిగే ఎన్నికల్లో మరోసారి సీఎం జగనన్నను, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి కోరాడు. ఈ సందర్భంగా గురువారం ఆయన సంగీతంపల్లి, తిమిరికుంటపల్లి, పత్రవాండ్లపల్లి, బావిచెరువుపల్లి, నిలువురాతిపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో మీ ఇంటికి జరిగిన మేలును గుర్తుంచుకుని ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, సర్పంచ్ సునీత, ఎంపీటీసీ లక్ష్మీదేవి, నాయకులు రంగారెడ్డి, మీసాల నాగరాజు, సిభక్తుల్లా, మల్లికార్జున, అన్సర్, బాషా, రాంప్రసాద్, హరి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కసముద్రం, జేకేపల్లి, సోలుకుంట్ల, కంచనగారిపల్లి, గొల్లపల్లి, మహమ్మదాబాద్ గ్రామాల్లో వాల్మీకి సంఘం నాయకులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు పాదయాత్ర వాల్మీకి శంకర, సొసైటీ అధ్యక్షుడు బొట్టుస్వామి, ఆరు మండలాల వాల్మీకులు పాల్గొన్నారు.


ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

బత్తలపల్లి: టీడీపీ కూటమికి ఓటు వేస్తే వారు అధికారంలోకి వచ్చాక టీడీపీ సానుభూతిపరులకే సంక్షేమ పథకాలు అందుతాయని, అలాంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి కోరారు. గురువారం బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి, మైనార్టీల కాలనీలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ, ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ కోటి సుధ, వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, యువనేత కోటి సురేష్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, నాయకులు యోగానంద ఆచారి, సంద్రా రామకృష్ణ, వడ్డె ప్రసాద్, మండల నారాయణ, సాకే గోపాల్, డి.సూరి, వెంకటరమణ, పరశురాంబాబు, చైతన్యరెడ్డి, పృథ్వీరాజ్, కడియాల కొండన్న, కమతం సూరి, మండల హరి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కోటిరెడ్డి బాలిరెడ్డి

ధర్మవరం అర్బన్: ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశామని 29వవార్డు వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత తెలిపారు. పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు కాలభైరవస్వామి ఆలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాలిరెడ్డి ప్రారంభించారు.

జగన్ ఉంటేనే జనం బాగుపడతారు







ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరిన 13వవార్డు టీడీపీ సానుభూతిపరులు , వైఎస్సార్‌సీపీలో చేరిన 18వవార్డు టీడీపీ మద్దతుదారులు , ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలోకి చేరిన 39వవార్డు టీడీపీ కార్యకర్తలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- వైఎస్సార్‌సీపీలోకి 310 కుటుంబాలు

ధర్మవరం: జగన్ ఉంటేనే జనం బాగుపడతారని, మూడు జెండాలు ఏకమైనా ప్రజల గుండెల్లో ఉండేది మాత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం 13, 18, 39 వార్డుల నుంచి 310 కుటుంబాలు టీడీపీ సానుభూతిపరులు, ఇతర పార్టీల వారు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి అందించిన పాలన గురించి ఇళ్ల వద్ద చర్చించుకుని ఎవరు అధికారంలో ఉంటే పేదల అభివృద్ధి జరుగుతుందో ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కరోనా విపత్కర సమయంలో మన బంధువులు ఎవరూ మాట్లాడకపోయినా కనీసం బాగలేదని చూడకపోయినా వలంటీర్లు ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించారన్నారు. కరోనా సమయంలో ఆర్థికలోటు ఉన్నా జగనన్న ప్రతి ఇంటికీ పథకాలు అందించారని గుర్తు చేశారు. చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రి అయినా ఏరోజూ ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల ఖాతాల్లోకి డబ్బు వేస్తుంటే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారని ఎద్దేవా చేశారన్నారు. చరిత్రలో 99 శాతం హామీలు నెరవేర్చిన ఏకైక రాజకీయ పార్టీ వైఎస్సార్‌సీపీ అని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడే రాజకీయాల్లో ఒక మార్క్ సృష్టించారన్నారు.

94 శాతం ఇళ్లకు పథకాలు

ధర్మవరం నియోజకవర్గంలో 1.04 లక్షల ఇళ్లు ఉంటే 97వేల ఇళ్లు అంటే 94 శాతం ఇళ్లకు పథకాలు అందించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ధర్మవరం ఎమ్మెల్యేగా ఉంటూ తాగునీరు, ఆసుపత్రులు, ఫ్లెఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు, రహదారులు, రిజర్వాయర్లు, పాఠశాలలు ఇలా అనేక అభివృద్ధి పనులు చేసి చూపించాన్నారు. నియోజకవర్గంలో 25వేల ఇళ్ల పట్టాలు అందించి పేదల సొంతింటి కలను నెరవేర్చానని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వేయించాలని తెలిపారు. 13, 18వ వార్డు ఇన్‌చార్జ్‌లు కాళంగి శ్రీనివాసులు, తీర్థాల వెంకటరమణ, కౌన్సిలర్ కడప రంగస్వామి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్, నాయకులు చాంద్‌బాషా, సుబహాన్, ఉడుముల రాము, అజంతా కృష్ణ, జీఆర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి గెలిపించుకుందాం

ధర్మవరం రూరల్: సంక్షేమ సారధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని సుబ్బరావుపేట గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ముందుగా ఆయనకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూలు చల్లుతూ బాణసంచా కాల్చుతూ కేతిరెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ ఐదేళ్లలో అర్హత కలిగిన వారందరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ చెన్నక్రిష్ణమ్మ, సీనియర్ నాయకులు వాసుదేవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, మండల ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ రామయ్య, సచివాలయాల కన్వీనర్ పోతుకుంట శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటస్వామి, ఎల్ఐసీ చంద్రశేఖర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరమణారెడ్డి, విశ్వనాథరెడ్డి, రాజు, చియ్యేడు శ్రీనివాసులు, తలారి ఆదినారాయణ, కదిరప్ప, లక్ష్మీనారాయణరెడ్డి, జి. రామలింగారెడ్డి, ఓబిరెడ్డి, జితేంద్రరెడ్డి, యర్రగుంటపల్లి ప్రకాష్‌రెడ్డి, చెలిమి రామయ్య, వెంకటేష్, జయరాం, పోతులనాగేపల్లి వెంకట్రామిరెడ్డి, నర్సిరెడ్డి, శివారెడ్డి, పోతిరెడ్డి, బిల్వంపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం



తగరకుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

కనగానపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి, వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తెలిపారు. గురువారం తగరకుంట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డిని ఎంపీగా బోయ శాంతమ్మ గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, అగ్రీబోర్డు చైర్మన్ వెంకటరాముడు, పార్టీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, యూత్ కన్వీనర్ అశోక్, నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, పెద్దిరెడ్డి, రమణారెడ్డి, చంద్రశేఖర్, సాయిరాం, మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రాతి గోపురం ప్రతిష్ట

ధర్మవరం అర్బన్: పట్టణంలోని యాదవవీధిలోనున్న స్వయంభు వరసిద్ధి వినాయక నూతన ఆలయం గర్భగుడిపై గురువారం రాతి గోపురాన్ని వేదమంత్రాల నడుమ ప్రతిష్ఠించారు. భక్తులు వరసిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. దాతల సహకారంతో దాదాపు రూ.3 కోట్లతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో 60 కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్



మంత్రి సమక్షంలో పార్టిలోకి చేరిన జనసేన నాయకుడు విజయ్

కదిరి టౌన్: టీడీపీకి చెందిన(వెల్డర్స్ అసోసియేషన్ సభ్యులు) 60 కుటుంబాల వారు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయశాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్ గెలుపునకు శక్తివంచనలేకుండా కృషి చేస్తామన్నారు. పార్టిలోకి చేరిన వారిలో నయూమ్, కేజీఎస్ జిలాన్, ఎంఎంఎస్ ఫయాజ్, అస్లామ్ బాషా, సయ్యద్ బాషా, మహమ్మద్, ఇమ్రాన్, శామీర్, ఎస్ఎండీ జిలాన్, హఫీజ్, ఆర్. మహమ్మద్, ఆర్.ఇమ్రాన్, నిజాం, రహీమ్, బాబ్జాన్, మస్తాన్ తదితరులు ఉన్నారు.

మంత్రి సమక్షంలో జనసేన నేత వైఎస్సార్‌సీపిలోకి చేరిక

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో కుటాగుళ్లకు చెందిన జనసేన యువ నాయకుడు విజయ్ వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆయనకు మంత్రి కండువా వేసి పార్టీలోకి స్వాగతించారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండండి



చలివేంద్రం ప్రారంభిస్తున్న రత్నాకర్, కమిషనర్

పుట్టపర్తి టౌన్: వేసవి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ సూచించారు. పుట్టపర్తి పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని కమిషనర్ అంజయ్యతో కలిసి ప్రారంభించారు. సత్యసాయి స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.

మృతురాలికి ఎమ్మెల్యే నివాళి

నల్లమాడ: రాగానిపల్లికి చెందిన వై.లోకేశ్వర్‌రెడ్డి భార్య లక్ష్మీదేవి(55) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి లక్ష్మీదేవి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కొత్తచెరువు: మండలంలోని కేశాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కేశవరెడ్డి గురువారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని కేశవరెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈసందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, తలమర్ల రెడెప్పరెడ్డి, సర్పంచ్ నరేంద్రరెడ్డి ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం.. సంక్షేమం కొనసాగిద్దాం



ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ



ఎద్దులవాండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కొత్తచెరువు: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగలన్నా, పేదలు అభివృద్ధి చెందాలన్నా ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దామని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం ఇండ్లవెంకటంపల్లి, దంట్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయా గ్రామాల్లో ఎమ్మెల్యేపై ప్రజలు పూలవర్షం కురిపిస్తూ, పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ అపూర్వస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం చేసుకుందామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి రూ.3 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. పేదలు బాగుపడుతుంటే చంద్రబాబు ఓర్వలేక పోతున్నారన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ప్రజలకు చెప్పుకునేందుకు ఏ ఒక్క పథకమైనా ఉందా అని ప్రశ్నించారు.

అవ్వా తాతల ఉసురు తగులుతుంది:

వలంటీర్ల ద్వారా అవ్వ, తాతలు, దివ్యాంగులకు ఫించన్ ఇవ్వకుండా చంద్రబాబు అడ్డుకున్నారని, వారి ఉసురు చంద్రబాబుకు తగులుతుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. రెండు నెలలు ఓపిక పడితే వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి ఎంపీపీ గాయత్రీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ భర్త మటన్ శంకర్, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ప్రహ్లాదరెడ్డి, సీనియర్ నాయకులు దాల్‌మిల్ సూరి, కొడపగానిపల్లి రఘునాథరెడ్డి, నరసింహారెడ్డి, పాదయాత్ర వాల్మీకి శంకర్, రాంభూపాల్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, నాగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, జయచంద్ర, రాము, ప్రతాప్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, ఎల్లప్ప, అశోక్, సుబ్బారావు పాల్గొన్నారు,

పతి కోసం సతి ముమ్మర ప్రచారం

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం నల్లమాడ పంచాయతీలోని ఎద్దులవాండ్లపల్లి, ఎద్దులవాండ్లపల్లి తాండా, చిల్లగోర్లపల్లిలో ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అపర్ణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీఆర్ కేశప్ప, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, నాయకులు సతీష్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, రామప్ప, నరసింహులు, ప్రతాప్‌నాయక్, రాంబాబునాయక్, బీ. శివ, శంకర, అశోక్, రాజారెడ్డి, ఎం.శంకర, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బత్తలపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ముదిగుబ్బ మండలం మద్దన్నగారి గ్రామానికి చెందిన రమణ(41) ధర్మవరంలో మగ్గం నేసుకుంటూ జీవనం సాగించేవాడు. స్వగ్రామంలో ఇంటిని మరమ్మతు చేయించేందుకు వెళ్లి గత నెల 27న బైకుపై ధర్మవరం వస్తుడగా కోడేకండ్ల వద్ద రోడ్డు డివైడర్‌ను ఢీ కొని తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కర్నూలుకు తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

మహారాజశ్రీ కదిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 361/2022

Between :

బావిలి రఫీ ...వాది

Vs

బి. కృష్ణ ప్రసాద్ ...ప్రతివాది

ప్రతివాదికి దావా నోటీసు

బి. కృష్ణ ప్రసాద్, తండ్రి బీకే నంజుండప్ప, వయస్సు 40 సంలు, రివెట్ వ్యాపారము, ఇనగలూరు గ్రామము, ఓ.డి. చెరువు మండలం, సెల్ నెం: 6361735795 అయిన నీకు, నీ హాజరు నిమిత్తము పై కోర్టులో 25-04-2024వ వాయిదా కలదు. సదరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు కోర్టు వారి ఎదుట కుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరై నీకు అక్షేపణలు ఏవైనా ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. అట్లు వాయిదా రోజున హాజరు కాకపోతే కోర్టు వారు నీకు పరోక్షమున తీర్మానము చేయబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు..)

స్థలము: కదిరి వాయిదా: 25-04-2024

పఠాన్ జాఫర్ ఖాన్
వాదిపరము న్యాయవాది, కదిరి.

పోలింగ్ విధులపై అవగాహన అవసరం

పుట్టపర్తి అర్బన్: ఎన్నికల అధికారులు పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. గురువారం జగరాజుపల్లి వద్ద ఉన్న మంగళకర ఎడ్యుకేషన్ ట్రస్ట్‌లో రెండో రోజు పోలింగ్ విధులపై అవగాహన కల్పించారు. తహసీల్దార్లు వేణుగోపాల్, వెంకటస్వామి, కళావతి, భారతి, రామనాథరెడ్డి, ఖాజాబీ, నాగభూషణ, ఎన్నికల అధికారి నరసింహులు, మనోజ్‌కుమార్, డీటీ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం ధ్వంసం

ధర్మవరం అర్బన్: ధర్మవరం సెబ్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 30.69 లీటర్ల అక్రమ మద్యాన్ని గురువారం పట్టణ శివార్లలో ధ్వంసం చేశారు. సెబ్ సీఐ గురుప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కృష్ణమూర్తి

ధర్మవరం అర్బన్: స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడిగా సింగం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా జెన్నే గోపికృష్ణ, ఉపాధ్యక్షుడుగా ఎంఏ కరీం, కార్యదర్శిగా భార్గవి, కోశాధికారిగా అబ్దుల్‌సాబ్, కమిటీ సభ్యులుగా ఇడపబత్తిని ప్రసాద్, బాబా ఫకృద్దీన్, శంకరయ్య, మోహన్, నరసింహమూర్తి, పెద్దన్న, శివకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు.